GSTIN-NO:36FKPSI308PIZX

epaper:tmedia.net.in

# టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్

సంపుటి : 7 | సంచిక : 89 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | బుధవారం 04-12-2024 | పేజీలు : 3

## సిఎంగా ఫడ్నవీస్.. ఏక్‌నాథ్ షిండే డిప్యూటీ సీఎం

**టీ మీడియా, డిసెంబర్ 3,ముంబయి :** మహారాష్ట్ర సిఎంగా దేవేంద్ర ఫడ్నవీస్, డిప్యూటీ సిఎంగా ఏక్‌నాథ్ షిండే , మరో డిప్యూటీ సిఎంగా అజిత్ పవార్ బాధ్యతలు చేపట్టబోతున్నట్లు సంబంధిత వర్గాలు తాజాగా వెల్లడించాయి. వీరి ప్రమాణ స్వకారం డిసెంబర్ 5వ తేదీన ఉంటుందని సదరు వర్గాలు స్పష్టం చేశాయి. అయితే కేబినెట్ మంత్రలకు సంబంధించి ఇంకా ఫైనల్ కాలేదని దీంతో.. సిఎం, ఇద్దరు డిప్యూటీ సిఎంలే ఆరోజు ప్రమాణ స్వకారం చేసే అవకాశం ఉందని జాతీయ మీడియా పేర్కొంటుంది.కాగా, ఇటీవల జరిగిన మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో మహాయతి కూటమి ఘన విజయం సాధించింది. ఈ కూటమిలో ప్రధాన పార్టీ అయిన బిజెపి ఈ ఎన్నికల్లో 132 సీట్లను గెలుచుకుంది. ఇక శివసేన షిండే పార్టీ 57, ఎన్ సిపి అజిత్ పవార్ పార్టీ 41 సీట్లు దక్కాయి. అయితే భారీ విజయం సాధించినా.. ఎన్నికల అనంతరం సిఎం పదవిపై బిజెపి అధిష్టానంతో ఢిల్లీలో ఉత్కంఠభరితంగా చర్చలు సాగాయి.



# అమరావతికి ఊపిరి

## -రూ.11 వేల కోట్లతో రాజధానికి కొత్త కళ

## - చకచకా అభివృద్ధి పనులు



**టి మీడియా, డిసెంబర్ 3,అమరావతి:** ఏపీ రాజధాని అమరావతిలో అభివృద్ధి పనులు చకచకా గాడిలో పడుతున్నాయి. రాజధాని అమరావతిలో కీలక పనులను పున:ప్రారంభించేందుకు సీఆర్డీఏ అథారిటీ సమావేశం ఆమోదం తెలిపింది. మొత్తం రూ. 11,467 కోట్ల మేర రాజధానిలో నిర్మాణ పనులు చేపట్టేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. సీఆర్డీఏ 41వ అథారిటీ సమావేశంలో ఆ మేరకు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. మొత్తం 23 అంశాలకు అథారిటీ ఆమోదం తెలిపింది. ఏపీలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అమరావతి విషయంలో పలు కమిటీలు వేసి నివేదికల ఆధారంగా ముందుకు వెళ్తున్నారు. సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన సీఆర్డీఏ అథారిటీ సమావేశంలో రూ. 11,467 కోట్ల విలువైన పనులకు కొత్తగా టెండర్లు పిలిచేందుకు నిర్ణయించారు. ప్రధాని రోడ్లు, ప్రభుత్వ భవనాలు, రిజర్వాయర్ల నిర్మాణం కోసం ఇందులో ఎక్కువగా వెచ్చించనున్నారు.సీడ్ కేపిటల్ లో నిర్మించే 360 కిమీల ట్రంక్ రోడ్లలో రూ.2498 కోట్లతో పనులు ప్రారంభానికి ఆమోదం తెలిపింది. వరద నివారణకు రూ.1585 కోట్లతో పాల వాగు,కొండవీటి వాగు,గ్రావిటీ కెనాల్ తో పాటు రిజర్వాయర్లు నిర్మాణానికి నిర్ణయించారు.. గెజిటెడ్,నాన్ గెజిటెడ్,క్లాస్ -4,అల్ ఇండియా సర్వీస్ అధికారుల భవనాలు పనులను 3523 కోట్లతో చేపట్టేందుకు అథారిటీ ఆమోదం తెలిపింది. రైతులకు ఇచ్చిన రిటర్నబుల్ లే అవుట్ లలో రోడ్లు,మౌళిక వసతుల కల్పనకు 3859 కోట్లకు అనుమతి ఇచ్చారు%.వీటితో పాటు హ్యాపీనెస్ట్ ప్రాజెక్ట్ కు అథారిటీ ఆమోదం తెలిపింది. ఆయా పనులకు వెంటనే టెండర్లు పిలిచి జనవరి నుంచి పనులు ప్రారంభించనున్నారు. ఈ భారీ కేటాయింపులతో అమరావతి ప్రాంతంలో రహదారులు, భవనాల నిర్మాణాలు జోరందుకోనున్నాయి. గవర్నమెంట్ కాంప్లెక్స్ లోని 5 ఐకానిక్ టవర్లు,అసెంబ్లీ,హై కోర్టు భవనాలు డిజైన్లకు ఇప్పటికే టెండర్లు పిలిచారు.ఈనెల 15 నాటికి డిజైన్ల టెండర్లు ఖరారు కానున్నాయి. డిసెంబర్ నెలాఖరుకు ఆయా భవనాల నిర్మాణాలకు కూడా టెండర్లు పిలవనున్నారు.సీఎం చంద్రబాబు పిలుపుతో కేవలం 58 రోజుల్లో రైతులు 34 వేల ఎకరాల భూమిని స్వచ్ఛందంగా ఇచ్చారు. దీంతో రాజధాని అమరావతి కొత్త కళను సంతరించుకోనుంది. మరో ఏడాది కాలంలోనే అమరావతి రూపురేఖలు పూర్తిగా మారిపోనున్నాయి.

### అథారిటీ ఆమోదించిన 3 అంశాలు

సాంకేతిక కమిటీ ఇచ్చిన నివేదిక ప్రకారం కాంట్రాక్ట్ ఏజెన్సీలతో ఒప్పందాలు రద్దు చేసుకున్నప్పటి నుంచి 120 రోజుల్లోగా పెండింగ్ బిల్లులు చెల్లించేందుకు అథారిటీ ఆమోదం.సాంకేతిక కమిటీ కి ప్రభుత్వం ఆమోదం తెలుపుతూ నవంబర్ 27న జీవో ఎంఎస్ 123 విడుదల..అమరావతి గవర్నమెంట్ కాంప్లెక్స్ లో భాగంగా మధ్యలో నిలిచిపోయిన గెజిటెడ్ ఆఫీసర్స్ టైప్ - 1,టైప్ - 2,క్లాస్ 4 ఉద్యోగుల అపార్ట్ మెంట్స్ పూర్తికి 594.54 కోట్లకు అథారిటీ ఆమోదం. మొత్తం 1440 అపార్ట్ మెంట్ ల పెండింగ్ పనులు(ఆర్కిటెక్చర్,ప్లంబింగ్,శానిటరీ,ఫైర్,సెక్యూరిటీ వంటివి)పూర్తికి 594.54 కోట్ల తో పాలనాపరమైన అనుమతులకు ఆమోదం.రెండేళ్ల తో పనులు చేపట్టేలా ఏజెన్సీకి ఇచ్చేందుకు నిర్ణయం.నిర్మాణంలో ఉన్న సిల్ట్ ప్లస్ 12 అంతస్తులతో మొత్తం 14 టవర్లు నిర్మాణం.2017 అక్టోబర్ 11న ఆయా క్వార్టర్ల నిర్మాణానికి అనుమతి.మొత్తం 785 కోట్ల అంచనాలు,408.63 కోట్ల పనులు 2019 కంటే ముందే పూర్తి..గెజిటెడ్ ఆఫీసర్స్ టైప్ - 1,టైప్ - 2,క్లాస్ - 4 ఉద్యోగుల క్వార్టర్ల వద్ద మౌళిక వసతుల కల్పనపనులను 226.26 కోట్లతో చేపట్టేందుకు అథారిటీ ఆమోదం. తాగునీరు,అండర్ గ్రౌండ్ డ్రైనేజి,వరద నీటి కాల్వపలు,వీధి దీపాలు,అంతర్గత రహదారులు,బిల్డింగ్ సెక్యూరిటీ,ల్యాండ్ స్కేపింగ్ పనులను చేపట్టేందుకు 2018 డిసెంబర్ 18న 121.34 కోట్లకు అథారిటీ ఆమోదం తెలిపింది..మార్చి 2019 లో పనులు ప్రారంభం అయ్యాయి..జూన్ 2019 లో నిలిచిపోయాయి..తిరిగి కాంట్రాక్ట్ ఏజెన్సీకి రెండేళ్లతో పనులు చేపట్టేలా ఇచ్చేందుకు నిర్ణయం.నాన్ గెజిటెడ్ ఆఫీసర్ల ఇళ్లకు మిగిలిన పనులను 607.50 కోట్లతో చేపట్టడానికి అథారిటీ ఆమోదం.(ప్రపంచ బ్యాంకు,ఏడీబీ నిధులు) మొత్తం 1140 ఫ్లాట్లు 12 టవర్లలో సిల్ట్ ప్లస్ 12 అంతస్తులతో నిర్మాణం.,నాన్ గెజిటెడ్ ఆఫీసర్ల ఇళ్లకు మిగిలిన పనులు,మౌళిక వసతులను 594.36 కోట్లతో చేపట్టేందుకు అథారిటీ ఆమోదం.(ప్రపంచ బ్యాంకు,ఏడీబీ నిధులు).మొత్తం 9 టవర్లు,సిల్ట్ ప్లస్ 12 అంతస్థులు తో మొత్తం 855 ఫ్లాట్లు నిర్మాణం..ఆలిండియా సర్వీస్ అధికారులు(ముఖ్య కార్యదర్శులు,కార్యదర్శులు)కు 115 బంగ్లాల పెండింగ్ పనులను 516.6 కోట్లతో చేపట్టేందుకు అథారిటీ ఆమోదం. 2017 డిసెంబర్ 27వ తేదీన ఆలిండియా సర్వీస్ అధికారులైన ముఖ్య కార్యదర్శులు,కార్యదర్శుల కోసం జీ ప్లస్ వన్ విధానంలో నిర్మించేందుకు 274.5 కోట్లకు పాలనాపరమైన అనుమతులు ఇచ్చారు..మే 2018 లో పనులు ప్రారంభమైనప్పటికీ జూన్ 2019 లో పనులు నిలిచిపోయాయి.. తిరిగి ఆ పనులను పూర్తి చేసేందుకు 516.6 కోట్లకు అథారిటీ ఆమోదం..మొత్తం 5,28,125 చ.అడుగుల విస్తీర్ణంతో ఈ 115 బంగ్లాలు నిర్మాణం.రెండేళ్ల తో పనులు చేపట్టేలా ఏజెన్సీకి ఇచ్చేందుకు నిర్ణయం. 13 - ఎల్పీఎస్ జోన్ల లో మొత్తం 8496.30 ఎకరాల్లో మౌళిక వసతులను 3859.66 కోట్లతో చేపట్టేందుకు అథారిటీ ఆమోదం. రైతులకు తిరిగిచ్చిన ల్యాండ్ పూలింగ్ స్కీం జోన్లలో మౌళిక వసతులు కల్పించేందుకు అవసరమైన నిధులు విడుదలకు ఆమోదం.రోడ్లు,వరద నీరు కాల్వలు,మంచినీటి సరఫరా,డ్రైనేజి,పవర్ డక్ట్స్,రీయూజ్ వాటర్ నెట్ వర్క్,వాకింగ్ ట్రాక్,సైకిల్ ట్రాక్ లతో మౌళిక వసతులు కల్పన.2019జూన్ కు ముందు 3306.59 కోట్లతో పనులు చేపట్టాలని నిర్నయం.సవరించిన అంచనాల ప్రకారం 3859.66 కోట్లకు ఆమోదం.7 జోన్ - 1ఎ - నెక్కల్లు - 1390.1 ఎకరాలు 8.జోన్ - 1బి - నెక్కల్లు,శాఖమూరు - 760.27 ఎకరాలు 9.జోన్ %-% 2బి అనంతవరం,నెక్కల్లు,నేలపాడు, శాఖమూరు,తుళ్లూరు గ్రామాల్లో కొన్ని భాగాలు %-% 1223.76 కిమీ 10.జోన్ %-% 2బి %-% అనంతవరం,నెక్కల్లు,నేలపాడు, శాఖమూరు,తుళ్లూరు గ్రామాల్లో కొన్నిభాగాలు %-% 862.80 కిమీ 11.జోన్ %-% 5బి %-% అబ్బరాజుపాలెం,బోరుపాలెం, దొండపాడు,రాయపూడి %-% 1788.42 కిమీ 12.జోన్ %-% 5డి %-% అబ్బరాజు పాలెం,తుళ్లూరు, రాయపూడి %-% 1488.81కిమీ 13.జోన్ %- 6 -% కొండమరాజుపాలెం,రాయపూడి %-% 981.72 కిమీ..అమరావతిలో హ్యాపీ నెస్ట్ ప్రాజెక్ట్ చేపట్టేందుకు సవరించిన అంచనాలకు(984.10 కోట్లకు)ఆమోదం.కొత్తగా టెండర్లు పిలిచేందుకు అనుమతి,ప్రాజెక్ట్ ఆలస్యంతో నష్టపోయిన 270.71 కోట్లు ప్రభుత్వం చెల్లించేందుకు అనుమతి. మొత్తం 12 టవర్లు జీ ప్లస్ 18 అంతస్తుల్లో 1200 ఫ్లాట్లు.మొత్తంగా 20,89,260 చదరపు అడుగుల్లో నిర్మాణం. 2018లో వంద శాతం సెల్ఫ్ ఫైనాన్సింగ్ ప్రాజెక్ట్ గా సీఆర్డీఏ చేపట్టింది..190 ఫ్లాట్లు మినహా మిగిలిన అన్ని ఫ్లాట్లు అమ్మకం. గతంలో 2018-19 అంచనాల ప్రకారం 720.5 కోట్లకు ఆమోదం తెలిపారు..2024-25 ధరల ప్రకారం 930 కోట్లు..దీనికి అదనంగా పెరిగిన లిఫ్ట్ చార్జీలు,లేబర్,డిజైన్ చార్జీలు,మెటీరియల్ ధర పెరగడంతో ప్రకారం 984.10 కోట్లకు చేరింది.మొత్తం అపార్ట్ మెంట్ల నిర్మాణానికి ల్యాండ్ ధర 59.32 కోట్లు(ఎకరాకు 4.1 కోట్ల చొప్పున 14.46 ఎకరాలు),నిర్మాణ ధర 984.10 కోట్లు,ఇతర ఛార్జీలు 37.76 కోట్లు కలిపి మొత్తం 1081.18 కోట్లు ఖర్చవుతుంది..అయితే చదరపు అడుగు 4049 రూపాయిల చొప్పున 1200 ఫ్లాట్లకు 845.89 కోట్లు ఆదాయం వస్తుంది.ప్రాజెక్ట్ ఆలస్యం కావడంతో 235.29 కోట్లు,రెరా నిబంధనల ప్రకారం వడ్డీ చెల్లింపునకు 35.42 కోట్లు ఖర్చు కలిపితే మొత్తం 270.71 కోట్లు నష్టం వస్తుంది.అమరావతి డెవలప్ మెంట్ కార్పొరేషన్ గతంలో ఇచ్చిన కాంట్రాక్ట్ లు ప్యాకేజి 1 నుంచి ప్యాకేజి 22 వరకూ,సీడ్ యాక్సిస్ రోడ్డుకు సంబంధించిన ప్యాకేజిలు రద్దుకు అథారిటీ ఆమోదం.

# గేటర్‌కు మహర్ధశ

## -పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం



**టీ మీడియా ,డిశంబర్ 3,హైదరాబాద్:** ప్రజా పాలన విజయోత్సవ వేడుకల్లో భాగంగా మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. రూ.5827 కోట్లతో చేపడుతున్న వివిధ అభివృద్ధి పనులు వర్చువల్‌గా ప్రారంభించారు .ప్రారంభించిన పలు అభివృద్ధి పనుల వివరాలు జిహెచ్ఎంసి పరిధిలో హెచ్ సిఐటిఐ ఫేజ్-1లో రూ.3446 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన సీఎం.హెచ్ఎంసీ పరిధిలోని రహదారులు, జంక్షన్ల సుందరీకరణకు రూ.150 కోట్లతో పనులకు శంకుస్థాపన.కేబీఆర్ పార్కు చుట్టూ ఆరు జంక్షన్లలో ఫ్లై ఓవర్లు అండర్ పాసుల నిర్మాణానికి శంకుస్థాపన.జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో చేపట్టిన ఆరాంఘర్-బహుదూర్పుర బారీ ఫ్లై ఓవర్.హైదరాబాద్ రోడ్స్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ (హెచ్ఆర్‌డీసిఎల్) అధ్వర్యంలో గ్రేటర్ సిటీలో రూ.1500 కోట్లతో రోడ్లను అభివృద్ధి చేసే ప్యాకేజీతో పాటు గతంలో పెండింగ్లో ఉన్న పనులకు శంకుస్థాపన చేసిన సీఎం.సిటీలో వరదనీరు నిలవకుండా వర్షపు నీటి సంరక్షణ, వరద నీటిని నియంత్రించే పనులకు రూ.17 కోట్ల అంచనాలతో చేపట్టే పనులను ప్రారంభించిన సీఎం.హైదరాబాద్ వాటర్ బోర్డు అధ్వర్యంలో నిర్మించిన ఆరు సీవరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్లు ప్రారంభం.తాగునీటి సరఫరాకు అవుటర్ రింగ్ రోడ్డు చుట్టూ వివిధ ప్రాంతాల్లో రూ.45 కోట్లతో చేపట్టిన 19 రిజర్వాయర్లను ప్రారంభించిన సీఎం.రూ.568 కోట్లతో చేపట్టే ఎస్ఎన్డీపీ పనులకు శంకుస్థాపన. అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అనుసంధానంతో కొత్త ఆన్లైన్ బిల్డింగ్ అప్రూవల్, లేఅవుట్ అప్రూవల్ సాఫ్ట్ వేర్ ను లాంఛనంగా ప్రారంభించిన సీఎం. 2025 ఫిబ్రవరి నుంచి అమల్లోకి రానున్న విధానం.



## ఫోన్ ట్యాపింగ్ లో మాజీ మంత్రి హరీష్‌రావు, డీసీపీపై కేసు

**టి మీడియా, డిసెంబర్ 3,హైదరాబాద్ బ్యూరో:** ఫోన్ ట్యాపింగ్ అంశం మరోసారి సంచలనంగా మారుతోంది. తాజాగా మాజీ మంత్రి హరీష్‌రావుపై కేసు నమోదయ్యింది. తన ఫోన్ కూడా ట్యాప్ చేశారని ఆరోపిస్తూ ఓ రియల్ ఏస్టేట్ వ్యాపారి ఇచ్చిన ఫిర్యాదు మేరకు హరీష్‌రావుతో పాటు టాస్క్‌ఫోర్స్ మాజీ డీసీపీ రాధాకిషన్‌రావుపై కేసు నమోదు అయ్యింది.మాజీమంత్రి హరీష్‌రావుపై పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. సిద్దిపేటకు చెందిన చక్రధర్‌గౌడ్ అనే రియల్ ఏస్టేట్ వ్యాపారి ఈ ఫిర్యాదు చేశారు. గతంలో తనపై అక్రమ కేసులు పెట్టి వేధించారంటూ ఫిర్యాదులో పేర్కొన్నారు. అంతే కాకుండా తన ఫోన్ కూడా ట్యాప్ చేశారని ఆరోపించారు చక్రధర్‌గౌడ్. ఆయన ఫిర్యాదు మేరకు హరీష్‌రావుతో పాటు టాస్క్‌ఫోర్స్ మాజీ డీసీపీ రాధాకిషన్‌రావుపై పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు అధికారులు. సెక్షన్ 120 (ఎ), 386, 409, ఐటీ యాక్ట్ 2008 కింద కేసులు నమోదు చేసినట్లు పంజాగుట్ట పోలీసులు తెలిపారు

# కాకినాడ పోర్టు అక్రమాలపై... వాడీ వేడి చర్చ

- కఠిన చర్యలు తీసుకోవాలన్న మంత్రులు
-10 అంశాలపై కేబినేట్ చర్చ
-కొత్త క్రీడా పాలసీకి గ్రీన్ సిగ్నల్




**టీ మీడియా, డిసెంబర్ 3,అమరావతి :** కాకినాడలో ఎగుమతులు, దిగుమతులు నిబంధలకు అనుగుణంగా జరగాలని ఎపి మంత్రి వర్గ సమావేశం నిర్ణయించింది.. ముఖ్యమంత్రి చంద్రబాబు నేడు అధ్యక్షతన జరిగిన కేబినేట్ భేటీలో మొత్తం 10 అంశాలపై చర్చించారు. ముఖ్యంగా కాకినాడ పోర్ట్ లో రేషన్ ఎగుమతులపైనే గంటన్నర పాటు చర్చ జరిగింది.. ఉప ముఖ్యమంత్రి పవన్ ఇటీవల కాకినాడలో పర్యటించి సేకరించిన వివరాలపై కూడా మంత్రులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు.. పేదలకు అందాల్సిన బియ్యం అక్రమం మార్గంలో మరీ ముఖ్యంగా కాకినాడ పోర్ట్ నుంచి తరలిపోవడం పట్ల పలువురు మంత్రులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇకపై ఎగుమతులు, దిగుమతులు సజావుగా సాగేందుకు తీసుకోవలసిన చర్యల గురించి చంద్రబాబు మంత్రుల అభిప్రాయాలను సేకరించారు.. పోర్టు అక్రమాలపై ఇప్పటికే వేసిన అయిదుగురు కమిటీ సభ్యుల నివేదిక వచ్చిన తర్వాత తదుపరి చర్యలు తీసుకుందామని కేబినేట్ ఏకాభిప్రాయానికి వచ్చినట్లు సమాచారం.

### కొత్త క్రీడా పాలసీకి గ్రీన్ సిగ్నల్ .

ఐటీ అండ్ గ్లోబల్ కేపాసిటీ సెంటర్స్ పాలసీ 4.0 అంటే ఆర్‌టీజీని పునర్వ్యవస్థీకరించే అంశంపై వెర్షన్ 4.0 అమలుపై మంత్రి వర్గంలో చర్చించి ఆమోద ముద్ర వేశారు. అలాగే ఏపీ టెక్స్‌టైల్స్ అండ్ గార్మెంట్స్ పాలసీ, ఏపీ మారిటైమ్ పాలసీ 4.0, ఏపీ టూరిజం పాలసీ, స్పోర్ట్స్ పాలసీలకు కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఇప్పటికే ఒలంపిక్స్, అంతర్జాతీయ స్థాయిలో పతకాలు సాధించిన వారికి ఇచ్చే ప్రోత్సకాలను పెంచుతూ ప్రభుత్వం ఇటీవల నిర్ణయం తీసుకుంది కేబినెట్. ఇక నూతన క్రీడా విధానానికి ఆమోద ముద్ర లభించింది.

### 15న ఆత్మార్పణ దినం

అలాగే పొట్టి శ్రీరాములు వర్ధంతి డిసెంబర్ 15 ను ఆత్మార్పణ దినంగా రాష్ట్ర ఉత్సవంగా జరిపేందుకు కేబినెట్ నిర్ణయం తీసుకుంది. ఆయుర్వేద, హెూమియోపతి మెడికల్ ప్రాక్టిషనర్స్ రిజిస్ట్రేషన్ ఆక్ట్‌లో సవరణల బిల్లుకు కేబినెట్ ఓకే చెప్పింది. దీంతో పాటు 41 వ సీఆర్‌డీఏ అథారిటీ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలకు కూడా ఏపీ కేబినెట్ సమావేశంలో ఆమోదం తెలిపింది. ఈ నెల 15 నుంచి అమరావతిలో పనులు ప్రారంభించాలని కూడా నిర్ణయించింది.



## క్రిమినల్ చట్టాలను జాతికి అంకితం

### -ప్రధాని నరేంద్ర మోడీ

**టీ మీడియా, డిసెంబర్ 3, చండీఘడ్:** కొత్తీగా తీసుకువచ్చిన మూడు క్రిమినల్ చట్టాలను ప్రధాని నరేంద్ర మోడీ జాతికి అంకితం చేశారు. ఈరోజు చండీఘడ్‌లో జరిగిన కార్యక్రమంలో ఈమేరకు ఆయన ప్రకటించారు. బ్రిటీష్ కాలం నాటి ఇండియన్ పీనల్ కోడ్, కోడ్ ఆఫ్ క్రిమినల్ ప్రొసీజర్ అండ్ ద ఇండియన్ ఎవిడెన్స్ యాక్టు చట్టాల స్థానంలో భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక సురక్ష సంహిత, భారతీయ సాక్ష్యా అధినియమ్ అనే చట్టాలను కేంద్ర ప్రభుత్వం జూలై ఒకటో తేదీ నుంచి అమలు చేస్తున్న విషయం తెలిసిందే. ఈ కొత్త మూడు న్యాయ చట్టాలను వంద శాతం అమలు చేసిన నగరంగా చండీఘడ్ నిలిచింది. ఈ నేపథ్యంలో జరిగిన కార్యక్రమంలో ప్రధాని మోడీ మాట్లాడుతూ.. రాజ్యాంగ విలువలు, వాటి ప్రాముఖ్యతకు లోటు రాకుండా భారతీయ న్యాయ సంహిత చట్టాలను రూపొందించాం. రాజ్యాంగంలో పొందుపరిచిన ఆశయాల దిశగా అడుగులు వేసేందుకు కొత్త క్రిమినల్ చట్టాలు ఉపయోగపడనున్నాయి. కొత్త చట్టాలతో ప్రజలందరికీ న్యాయం జరుగుతుంది. ఉగ్ర సంస్థలు తప్పించుకోలేని రీతిలో కొత్త చట్టాలు పకడ్బందీగా ఉన్నాయని’ ఆయన అన్నారు.గతంలో ఉన్న క్రిమినల్ చట్టాలు భారతీయుల్ని శిక్షించాలన్న ఉద్దేశంతో ఉన్నాయని, వాళ్లను బానిసలుగా చూసే విధంగా చట్టాలను ఉన్నట్లు చెప్పారు. బానిసల కోసం చట్టాలను మనం ఎందుకు అమలు చేయాలని ప్రధాని ప్రశ్నించారు. బ్రిటీష్ కాలం నాటి మైండ్‌సెట్ నుంచి దేశ ప్రజలు బయటపడాలన్నారు.



## కన్నీళ్లకే కష్టాలు..! లారీ ప్రమాద ఘటన

### -ఒక్కో కుటుంబానిది.. ఒక్కొక్క కథ..!

**టి మీడియా, డిసెంబర్ 3,రంగారెడ్డి :** జిల్లాలోని హైదరాబాద్ - బీజాపూర్ హైవే రోడ్డుపై లారీ బీభత్సంలో నలుగురు ప్రాణాలు కోల్పోయిన ఘటన తెలిసిందే..! ఈ ఘటనతో మృతుల కుటుంబాలలో తీరని విషాదం నెలకొంది. ఒకరు తమ పెద్దదిక్కును కోల్పోవడంతో కన్నీరు

మిగతా 3లో..

# పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

- **జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

**టీ మీడియా, డిసెంబర్ 3, వనపర్తి బ్యూరో :** రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగుల ఉన్నతి కోసం అనేక కార్యక్రమాలను చేపడుతోందని, దివ్యాంగులు వాటిని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి పేర్కొన్నారు. మంగళవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కలెక్టర్ ఆదర్శ్ సురభి అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే మేఘా రెడ్డి హాజరయ్యారు. డిసిసిబి చైర్మన్ మామిళ్ళపల్లి విష్ణువర్ధన్ రెడ్డి, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మెగా రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగుల ఉన్నతి కోసం అనేక కార్యక్రమాలు చేపడుతోందని, వాటిని దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రస్తుతం దివ్యాంగులకు ప్రభుత్వం నుంచి రూ.4 వేల పెన్షన్ అందుతుందని, త్వరలోనే పెన్షన్ సాయాన్ని రూ. 6 వేలకు పెంచేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోందని చెప్పారు. వనపర్తి జిల్లాలో వికలాంగుల కోసం ప్రత్యేకంగా మెడికల్ కాలేజీ సమీపంలో 1000 చదరపు గజాలలో షెల్టర్ ఏర్పాటు చేసేందుకు ఇప్పటికే కలెక్టర్ ద్వారా అనుమతులు జారీ చేయించడం జరిగిందన్నారు. త్వరలోనే జిల్లాకు సీఎం రేవంత్ రెడ్డి రానున్నారని, జిల్లాలో మెగా జాబ్ మేళా, రుణ మేళా నిర్వహించడం జరుగుతుందని వాటిని కూడా దివ్యాంగుల సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఎవరైనా దివ్యాంగులు వ్యాపారం పెట్టుకోవాలనుకుని, బ్యాంకు లోన్ కోసం ప్రయత్నించేవారు తమ దరఖాస్తులను ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తెచ్చిస్తే సిఫారసు చేయడం జరుగుతుందన్నారు. దివ్యాంగులకు అన్ని విధాలా సాయం చేసేందుకు కృషి చేస్తామని చెప్పారు. రెండు కాళ్లు లేకపోయినా దేశ రాజకీయాల్లో కీలకపాత్ర వహించిన జైపాల్ రెడ్డి ని స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరూ ఉన్నత స్థాయికి ఎదగాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. వనపర్తి



నియోజకవర్గానికి చెందిన ఇల్లు లేని దివ్యాంగులకు ఇందిరమ్మ ఇల్లు లబ్ధి చేకూర్చేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ అంగవైకల్యం శరీరానికే తప్ప మనసుకు కాదని, ప్రతి ఒక్కరూ ఆత్మవిశ్వాసంతో ముందుకెళ్లాలని చెప్పారు. ప్రతి ఒక్కరు దివ్యంగులను గౌరవించాలని సూచించారు. 2023-24 సంవత్సరానికి సంబంధించి జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 22 మంది దివ్యాంగులకు 80 శాతం సబ్సిడీతో లోన్లు ఇవ్వడం జరిగిందన్నారు. రాబోయే సంవత్సరం మరింత మందికి రుణాలు ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. వ్యాపారవేత్తలుగా ఎదగాలనుకునే దివ్యాంగులకు ప్రభుత్వం తరఫున పూర్తి సహకారం ఉంటుందని చెప్పారు. డిసెంబర్ 4 వ తేదీ నుంచి కలెక్టరేట్లో మూడు రోజులపాటు అలింకో అనే సంస్థ ద్వారా ఉచితంగా దివ్యాంగుల ఉపకరణాలను పంపిణీ చేసేందుకు ప్రత్యేక క్యాంపులను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా ఇటీవల దివ్యాంగులకు ఆటల పోటీలు నిర్వహించగా, అందులో ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు అందజేయడంతో పాటు సత్కారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ లక్ష్మమ్మ, వనపర్తి మున్సిపల్ చైర్మన్ పుట్టపాకుల మహేష్, డిఆర్డిఓ ఉమాదేవి, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, సంక్షేమ శాఖ సిబ్బంది అరుంధతి, రాంబాబు, భాస్కర్, దివ్యాంగులు తదితరులు పాల్గొన్నారు.

## ఆంజనేయ స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే

**టీ మీడియా, డిసెంబర్ 3, వనపర్తి బ్యూరో :**



వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ఎమ్మెల్యేగా విజయం సాధించి సంవత్సరం పూర్తి అయిన సందర్భంగా వనపర్తి పట్టణంలోని చింతల హనుమాన్ టెంపుల్ లో ప్రత్యేకంగా పూజలు నిర్వహించడం జరిగింది. వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డికి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ అభిమానులు అందరూ కలిసి బొకేలు ఇచ్చి శాలువలతో ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఎమ్మెల్యే మేఘా రెడ్డి మాట్లాడుతూ వనపర్తి నియోజకవర్గ ప్రజలు ఎమ్మెల్యేగా గెలిపించి ఒక్క సంవత్సరం పూర్తి కావడం జరిగింది కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు 10 లక్షలు ఆరోగ్య బీమా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం 200 యూనిట్ల ఉచిత కరెంటు 500 కి గ్యాస్ సిలిండర్ రెండు లక్షల రుణమాఫీ 60 వేల ఉద్యోగాలు భర్తీ చేసి పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లడం జరుగుతుంది వనపర్తి నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసుకుందాం అని సూచించారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్, మార్కెట్ కమిటీ చైర్మన్ , మున్సిపల్ చైర్మన్, మున్సిపల్ కౌన్సిలర్స్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

## అకాల వర్షానికి తడిసిన ధాన్యం

**టీ మీడియా, డిసెంబర్ 3, ఆత్మకూరు:**




వనపర్తి జిల్లా ఆత్మకూరు మండల కేంద్రంలో కురిసిన అకాల వర్షాలతో వ్యవసాయ మార్కెట్ కేంద్రంలో వరి ధాన్యం తడిసి ముద్దాయింది. తడిసిన ధాన్యని ప్రభుత్వం కొనుగోలు చేసి ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు..ధాన్యం ప్రక్రియ వేగవంతం చేయకపోవడం వల్ల ధాన్యం తడిసిపోయిందని రైతులు ఆందోళనలు చెందుతున్నారు. వారం రోజులుగా మార్కెట్ లో పడి గాల్పులు కాస్తున్న ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం సాగడం లేదని రైతులు వాపోయారు. అకాల వర్షాల వల్ల పూర్తిగా నష్టపోతున్నామని రైతులు ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వడ్ల ను కొనుగోలు చేసి ఆదుకోవాలని రైతులు వేడుకుంటున్నారు.

## ఖాళీగా దర్శనం ఇస్తున్న ఆర్టిఐ బోర్డు

- **నిర్లక్ష్యం వహిస్తున్న తహసిల్దార్**

**టీ మీడియా, డిసెంబర్ 3, వనపర్తి బ్యూరో :**



ప్రభుత్వ కార్యాలయాలు, సంస్థల నుంచి సమాచారాన్ని అడిగి తీసుకునే అధికారం సామాన్యుడికి ఉంది. ఏ ఆఫీసుకు వెళ్ళినా పనిచేయించుకోవటం, తనకు కావలసిన సమాచారాన్ని రాబట్టటం కష్టతరమైన నేపథ్యంలో భారత ప్రభుత్వం 12 అక్టోబర్ 2005 తేదీన ఈ సమాచార హక్కు చట్టం భారతదేశమంతటా అమలులోకి వచ్చింది. దీనిని ఉపయోగించుకొని, ప్రభుత్వ పనులపై సమచారాన్ని పొందవచ్చు. ఇంతకు ముందు పార్లమెంటు, లేక విధాన సభ లేక విధాన పరిషత్ సభ్యులకు గల ఈ సౌకర్యాన్ని, ఈ చట్టం ద్వారా ప్రజలందరికి కలిగింది. ప్రభుత్వ అధికారులు అడగక పోయినా వారంతట వారే విధి విధానాలు, ఉద్యోగుల బాధ్యతలు మొదలైన 17 అంశాల గురించి సమాచారం ఇవ్వాలి. దీని ప్రకారం ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో సహాయ పౌర సమాచార అధికారి, పౌర సమాచార అధికారి, అప్పిలేట్ అధికారుల పేర్లు వారి ఫోన్ నెంబర్లను, ప్రజలకు కనిపించే విధంగా బోర్డుమీద స్పష్టంగా రాసి ఉంచాలి. సమాచార హక్కు చట్టంలో మొత్తం 6 అధ్యాయాలు, 31సెక్షన్లు ఉన్నాయి. కానీ ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యంతో సమాచార హక్కు చట్టం తుంగలో తొక్కుతున్నారు. సమాచారం ఇచ్చేది ఏమో కానీ సమాచార హక్కు చట్టం బోర్డును కూడా ఏర్పాటు చేయడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. వనపర్తి జిల్లా కొత్తకోట మండలం తాసిల్దార్ కార్యాలయంలో సమాచార హక్కు చట్టం బోర్డును ఏర్పాటు చేయడంలో తాసిల్దార్ అలసత్వం వహిస్తున్నారు. గతంలో వనపర్తి ఆర్డిఓ గా పని చేసిన పద్మావతి బదిలీ కావడంతో ఆమె స్థానంలో ధరూర్ సుబ్రహ్మణ్యం పదవి బాధ్యతలు చేపట్టారు. పదవి బాధ్యతలు చేపట్టి రెండు నెలలు దాటిన ఇంతవరకు సమాచార హక్కు చట్టం బోర్డులో అప్పిలేట్ అధికారి అయిన ఆర్డీవో పేరును , సహాయ సమాచార అధికారి పేరును ఇంతవరకు నోటీసు బోర్డులో చేర్చలేదు. సమాచార బోర్డు ఏర్పాటుతో పాటు, సమాచారం ఇవ్వడం లోనూ రెవిన్యూ అధికారులు అలసత్వం వహిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు.

# ఒకే రోజు ఇద్దరు ఇంటర్ విద్యార్థులు హత్య

- **కాలేజీ యామన్యాలపై అనుమానాలు**

**టి మీడియా, డిసెంబర్ 3,సూర్యాపేట:**



తెలంగాణ రాష్ట్రంలోని రెండు వేర్వేరు కాలేజీల్లో ఒకే రోజు ఇద్దరు ఇంటర్ విద్యార్థులు ఆత్మహత్యకు పాల్పడ్డారు. రాష్ట్రంలో విద్యార్థుల వరుస ఆత్మహత్యలు కలకలం రేపుతున్న తరుణంలో ఒకే రోజు ఇద్దరు విద్యార్థుల ఆత్మహత్యలు రాష్ట్ర వ్యాప్తంగా చర్చణీయాంశంగా మారాయి. వివరాల్లోకెళ్తే..బీబీనగర్ మండలంలోని పెద్దపలుగు తండాకు చెందిన బానోతు తనుష్ నాయక్ (16) అనే విద్యార్థి అన్నోజిగూడలోని నారాయణ జూనియర్ కాలేజీలో ఇంటర్ ఫస్టియర్ (ఎంపీసీ) చదువుతున్నాడు. సోమవారం సాయంత్రం హాస్టల్ బాత్‌రూమ్‌లోకి వెళ్లిన తనుష్ ఎంత సేపటికీ బయటకు రాలేదు. దీంతో ఆందోళన చెందిన తోటి విద్యార్థులు, హాస్టల్ సిబ్బంది తలుపులు పగులగొట్టి లోనికి ప్రవేశించారు. అప్పటికే తనుష్ ఉరికి వేలాడుతూ విగత జీవిగా కనిపించాడు. హుటాహుటీన సమీపంలోని ఆస్పత్రికి తీసుకెళ్లగా అప్పటికే అనుష్ మృతి చెందినట్టు వైద్యులు ధ్రువీకరించారు. దీంతో పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని నేరుగా గాంధీ ఆస్పత్రికి తరలించారు. తనుష్ మృతిపై కాలేజీ యాజమన్యం చెబుతున్న సమాధానం పలు అనుమానాలకు తావిస్తుంది. విద్యార్థికి ఫిట్స్ వచ్చాయని, అందుకే మృతి చెందాడని నిస్సిగ్గుగా బుకాయిస్తుంది. బాత్రూంలో ఉరి కొయ్యకు వేలాడుతూ కనిపించిన విద్యార్థికి.. ఫిట్స్ ఎలా వచ్చి మృతి చెందాడో సదరు కళాశాల నిర్వాహకులకే తెలియాలి. మృతుడి తల్లిదండ్రులు మాత్రం కాలేజీలో అధ్యాపకుల వేధింపుల కారణంగానే ఆత్మహత్య చేసుకొని ఉంటాడని ఆరోపించారు. దీంతో తనుష్ తల్లిదండ్రులతోపాటు బంధువులు, విద్యార్థి సంఘాలు కాలేజీ తీరును తప్పుబడుతూ నిరసనకు దిగారు.

**ఎన్ఎస్ఆర్ కాలేజీలో మరో విద్యార్థి ...**

నిజామాబాద్ జిల్లా మోపాల్ మండలం చిన్నతడం గ్రామానికి చెందిన ప్రజ్ఞారెడ్డి అనే విద్యార్థి ప్రగతినగర్‌లోని ఎన్ఎస్ఆర్ ఇంపల్స్ ఐఐటీ గర్ల్స్ కాలేజీలో ఇంటర్ ఎంపీసీ ద్వితీయ సంవత్సరం చదువుతుంది. అక్కడే హాస్టల్‌లో ఉంటూ చదువుకుంటోంది. ఏం జరిగిందో తెలియదుగానీ సోమవారం ఉదయం 9.30 గంటల సమయంలో ప్రజ్ఞారెడ్డి తన హాస్టల్ గదిలో సీలింగ్ ఫ్యాన్‌కు ఉరి వేసుకొని మృతి చెందింది. విద్యార్థిని మృతి చెందిన విషయాన్ని దాచి పెట్టేందుకు యత్నించిన కాలేజీ యాజమాన్యం హైడ్రామాకు తెరదించింది. హుటాహుటిన మృతదేహాన్ని గాంధీ ఆస్పత్రికి తరలించింది. దీంతో విద్యార్థిని మృతిపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ప్రజ్ఞారెడ్డి తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. కాలేజీలో వేధింపుల కారణంగా ఆత్మహత్య చేసుకుందా లేదా మరేదైనా కారణం ఉందా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## కరెంట్ షాక్ తో మహిళ మృతి

**టీ మీడియా, డిసెంబర్ 3,వనపర్తి బ్యూరో :**



గోపాల్పేట్ మండల పరిధిలోని మున్ననూరు గ్రామంలో ఇంటి ముందు వాకిలి ఊడుస్తుండగా కరెంటు తీగలు తగిలి విద్యుత్ షాక్ తో మహిళ మృతి చెందిన ఘటన మంగళవారం గ్రామంలో విషాదం నింపింది. స్థానికులు,కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం మున్ననూర్ గ్రామానికి చెందిన ఏరుకలి యాదమ్మ (లెట్)భర్త సాయిలు, పెద్ద కుమారుడు శివ చిన్న కుమారుడు శేఖర్ (38) ఉదయాన ఇంటిముందు వాకిలి ఊడిస్తుండగా కరెంట్ తీగలు తగిలి షాక్ కొట్టడంతో అక్కడికక్కడే మృత్యువాత చెందింది. ఈ సందర్భంగా కుటుంబ బాధితులు మాట్లాడుతూ కేవీఎల్ వైర్ ఇంటి సర్వీసు వైర్ కు తాకి ఇంటి వాకిలి ఊడుస్తుండగా జైవైరు సర్వీస్ వైర్ ఈమెకు తాగి కరెంట్ షాట్తో మృతి చెందింది. ఎన్నిసార్లు కరెంటు వారికి చెప్పగా పట్టించుకోకుండా స్పందించకుండా చూసి చూడనట్లు వెళ్తున్నారు అన్నారు. అనంతరం గోపాల్పేట్ ఎస్సై వివరాలు తెలుసుకుని కఠినమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఎమ్మెల్యే మెగా రెడ్డికి విషయానికి చేరవేగా వెంటనే స్పందించి కుటుంబానికి పదివేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. కాంగ్రెస్ పార్టీ మండల ఇన్చార్జి సతిసిలా రెడ్డి , గ్రామం ఇన్చర్జ్ మల్లేష్ యాదవ్ రమేష్ , యాదయ్య తదితరులు. అందజేశారు .

## స్కావెంజర్లకు వేతనాలు చెల్లించాలి

- **హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్ జిల్లా కమిటీ**

**టీ మీడియా, డిసెంబర్ 3, వనపర్తి బ్యూరో :**



వనపర్తి జిల్లా పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో సావెంజర్స్ గా పని చేస్తున్న సిబ్బందికి ప్రతినెల రెగ్యులర్గా వేతనాలు చెల్లించాలని కలెక్టర్ కి వినతిపత్రం అందించడం జరిగింది. వనపర్తి జిల్లా పరిధిలో ప్రభుత్వ పాఠశాలల్లో స్యావెంజర్గా పనిచేస్తున్న సిబ్బందికి సకాలంలో వేతనాలు అందించడం లేదని ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్ వనపర్తి జిల్లా కమిటీ నీ సంప్రదించటం జరిగింది. ఈ విషయమై వనపర్తి జిల్లా కలెక్టర్ కి సావెంజర్స్ ఎదుర్కొంటున్న ఆర్థిక ఇబ్బందుల గురించి వివరిస్తూ వనపర్తి జిల్లా పరిధి లోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో శుభ్రత సానిటైజేషన్ నిర్వహిస్తూ విద్యార్థుల యొక్క ఆరోగ్యాన్ని కాపాడే కీలక పాత్ర పోషిస్తున్నారు. కావున వీరికి వేతనాలు రెగ్యులర్గా జీతాల చెల్లింపు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని కలెక్టర్ కి విన్నవించడం జరిగింది. దీనిపై తక్షణమే ఆదేశాలు జారీ చేసి వీరి జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు ప్రభుత్వం ఈ కుటుంబాలకు మద్దతు ఇవ్వాలని వినతి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జి.టి శ్యామ్ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ నెంబర్, వనపర్తి జిల్లా జనరల్ సెక్రెటరీ గద్వాల. ఆంజనేయులు ,జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ గొర్ల శైలెన్ కుమార్ పాల్గొన్నారు.



## ప్రజా పాలన విజయోత్సవ ర్యాలీ

**టీ మీడియా, డిసెంబర్ 3, రామకృష్ణాపూర్:**

క్యాతనపల్లి మున్సిపాలిటీ రామకృష్ణాపూర్ లో ప్రజాపాలన విజయోత్సవ ర్యాలీ కార్యక్రమాన్ని ప్రభుత్వం ఆదేశాల మేరకు సోమవారం నిర్వహించడం జరిగింది. కౌన్సిల్ సభ్యులచే స్థానిక విఠల్ నగర్ నుండి రాజీవ్ చౌక్ వరకు ర్యాలీ తీశారు. అనంతరం రాజీవ్ చౌక్ లో కౌన్సిల్ సభ్యులు, ప్రజా ప్రతినిధులు ప్రజాపాలన విజయోత్సవముల గురించి మాట్లాడడం జరిగినది. అలాగే పుర కార్యాలయము నందు పారిశుద్ధ ఉత్తమ కార్మికులను కౌన్సిల్ సభ్యులు శాలువాలతో సన్మానించి కార్మికులకు సబ్బులు,నూనెలు ఇవ్వడం జరిగినది. మెప్మా విభాగములో ఎస్ హెచ్ జి సంఘాలకు కౌన్సిల్ సభ్యులచే బ్యాంకు లింకేజ్ ప్రొసీడింగ్స్ అందజేయడము జరిగినది. అలాగే మెడికల్ సిబ్బందిచే పారిశుద్ధ్య సిబ్బందికి,కార్యాలయ సిబ్బందికి, కౌన్సిల్ సభ్యులకు వైద్య పరీక్షలు నిర్వహించడము జరిగినది. ఈ కార్యక్రమంలో చైర్ పర్సన్ జంగం కళ,పుర కమిషనర్ జి.రాజు,వైస్ చైర్ పర్సన్ విద్యాసాగర్ రెడ్డి,కౌన్సిల్ సభ్యులు,మేనేజర్ డి.స్వామి కో-ఆప్షన్ సభ్యులు,రెవెన్యూ ఆఫీసర్ కె.సతీష్,కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కును బాధితులకు అందించిన

- **ఎంఐఎం పార్టీ పెబ్బేరు మండల అధ్యక్షుడు ఎం.డి ఆఫ్రోజ్**

**టీ మీడియా, డిసెంబర్ 3, వనపర్తి బ్యూరో :**




అసదుద్దీన్ ఓవైసీ అక్బరుద్దీన్ ఓవైసీ ఆదేశాల మేరకు రియాజ్ ఉల్ ఎఫ్ అండ్ డి ఎమ్మెల్సీ సహకారంతో పెబ్బేరు మున్సిపాలిటీ 7వ వార్డుకు చెందిన మొహమ్మద్ జుబైర్ కి సీఎం రిలీఫ్ ఫండ్ కింద 18000 రూపాయల చెక్కును వారి నివాసానికి వెళ్లి బాధితునికి చెక్కును అందించిన ఎంఐఎం పార్టీ పెబ్బేరు మండల అధ్యక్షుడు ఎం.డి ఆఫ్రోజ్ ఈ సందర్భంగా లబ్ధిదారులు అసదుద్దీన్ ఓవైసీ ని అక్బరుద్దీన్ ఓవైసీకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఐఎం పార్టీ మండల ఉప అధ్యక్షుడు జకీర్, ఎంఐఎం నాయకులు సలాం, ఇర్ఫాన్, మసూమ్, మీడియా ఇంచార్జ్ సమీర్, తదితరులు పాల్గొన్నారు.

## డిప్యూటీ సీఎం భట్టి ని కలిసిన కందిమల్ల వీరబాబు

- **డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కి మా గ్రామ ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు వీరబాబు**

**టీ మీడియా ,డిసెంబర్ 3, ముదిగొండ :**



ముదిగొండ మండల పరిధిలోని యడవల్లి గ్రామంలోని శ్రీ యోగానంద లక్ష్మి నరసింహస్వామి దేవాలయ అభివృద్ధికి " 4 కోట్ల 75 లక్షల" జీ.ఓ (గవర్నమెంట్ ఆర్డర్) జీవో ఇవ్వడంతో.. ఈ సందర్భంగా మధిర నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ బీ బ్లాక్ అధ్యక్షుడు మాజీ ఎంపీటీసీ సభ్యులు కందిమల్ల వీరాబాబు గౌడ్ మంగళవారం ప్రజా భవన్ లో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఆర్థిక మరియు ప్రణాళిక మరియు విద్యుత్ శాఖ మంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్కని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పూల బొకే ఇచ్చి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## పారిశుధ్య కార్మికుల సన్మానం భగవంతునికి చేసినట్లే

- **శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి**

**టీ మీడియా, డిసెంబర్ 3, వనపర్తి బ్యూరో :**



ప్రజాపాలన ప్రజా విజయోత్సవాల్లో భాగంగా మూడవ రోజైన మంగళవారం మున్సిపాలిటీ దినోత్సవంగా జరుపుకోవడం జరిగింది. స్థానిక దాచ లక్ష్మయ్య ఫంక్షన్ హాల్లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డితో పాటు జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. మున్సిపాలిటీ దినోత్సవం సందర్భంగా పారిశుధ్య కార్మికులకు ఫంక్షన్ హాల్లో మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఉత్తమ సేవలు అందిస్తున్న పారిశుధ్య కార్మికులు, వాటర్ మెన్, ఎలక్ట్రిసిటీ పని చేసే వారిని శాలువాలతో సన్మానం చేసి ప్రశంసా పత్రాలను అందజేశారు. అదేవిధంగా పారిశుధ్య కార్మికులకు ఏకరూప దుస్తులు, మెప్మా మహిళా సంఘాల సభ్యులు 20 సంఘాలకు రూ. 2 కోట్ల 30 లక్షల యాభై వేల రూపాయల బ్యాంక్ లింకేజీ చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా శాసన సభ్యులు మాట్లాడుతూ మున్సిపల్ సిబ్బంది బాగా పని చేసి వనపర్తి జిల్లాను అద్దం లాగ పరిశుభ్రంగా తీర్చిదిద్దారు అని కొనియాడారు. వనపర్తి పట్టణంలోని 33 వార్డుల్లో దాదాపు లక్ష మందికి దోమలు కుట్టకుండా వ్యాధులు ప్రబలకుండా మున్సిపల్ సిబ్బంది తమ పారిశుధ్య కార్యక్రమాల ద్వారా కాపాడుతున్నారని తెలియజేశారు. తమ ఆరోగ్యాలను ఫణంగా పెట్టి ఉదయాన్నే వార్డులను శుభ్రం చేస్తారని ప్రజలకు వాటర్మెన్లు ప్రజలకు అవసరమైన తాగునీటినీ సరఫరా చేస్తారని అందుకే వారిని సన్మానం చేయడం అంటే భగవంతుని సన్మానం చేయడమే అని పేర్కొన్నారు. సరిగ్గా ఇదే రోజున రాష్ట్ర వ్యాప్తంగా ఓట్ల లెక్కింపులో 92 లక్షల ఓట్లు వేసి అధికారం కట్టబెట్టినందుకు ధన్యవాదాలు తెలిపారు. పారిశుధ్య కార్మికుల సమస్యలు ప్రభుత్వానికి వివరించి పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అంతకు ముందు ముందు డిసెంబర్ 3న తెలంగాణా ఉద్యమకారుడు శ్రీకాంతా చారి వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. తెలంగాణ ఉద్యమంలో ఉద్యమాన్ని రగలించి ముందుకు తీసుకు వెళ్లడంలో శ్రీకాంత చారి ఘనకీర్తిని సాధించాడని కొనియాడారు. జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, అదనపు కలక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, మున్సిపల్ చైర్మన్ పి. మహేష్, వైస్ చైర్మన్ కృష్ణ, మున్సిపల్ కమిషనర్ పూర్ణ చందర్, ఇతర అధికారులు, వార్డు కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ ఎవరు ఆపిన ఆగదు

- **కొమ్ము చెన్నకేశవులు మాదిగ**

**టీ మీడియా, డిసెంబర్ 3, వనపర్తి బ్యూరో :**



నాడు రాజ్యాంగ రచన ఆగలే. ఈరోజేసే వర్గీకరణ ఎవరు ఆపిన ఆగదు. మాలల్లో మనువాదులు పెరిగిపోయింగ్రు. లీడర్లు మీ వన్ సైడ్ లవ్ పనిచేయదు. 30 ఏండ్లుగా మందకృష్ణ మాదిగది నల్ల కండువానే. మొలకల పల్లి పరశురాముడు మాదిగ ఎం ఎస్ ఎఫ్ వనపర్తి జిల్లా అధ్యక్షులు, మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ ఎం ఎస్ ఎఫ్ పెద్దమందడి ప్రభుత్వ కళాశాల కమిటీ ఎస్సీ వర్గీకరణ ఏబిసిడి అమలు చేశాకే ఉద్యోగం నోటిఫికేషన్ ఇవ్వాలి. మంగళవారం పెద్దమందడి మండల కేంద్రంలో ఎంఎస్ఎఫ్ ప్రభుత్వ జూనియర్ కళాశాల సమావేశం ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా కొమ్ము చెన్నకేశవులు మాదిగ ఎమ్మార్పీఎస్ వనపర్తి జిల్లా అధ్యక్షులు హాజరై మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ ల వర్గీకరణ చట్టబద్ధ సాధన కోసం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ మూడు దశాబ్దాలుగా ప్రభుత్వాలపై ఉద్యమాలు పోరాటాలు చేయడం జరుగుతుంది కానీ సుప్రీంకోర్టు ఆగస్టు ఒకటో తారీకు నాడు ఎస్సీ వర్గీకరణ రాష్ట్ర ప్రభుత్వాలు చేసుకోవచ్చని హామీ ఇవ్వడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ లో ఉన్న 59 కులాలకు ఏబిసిడి వర్గీకరణ చేస్తాం కొత్త పాత ఉద్యోగ నోటిఫికేషన్లలో రిజర్వేషన్లు కల్పిస్తాం. ప్రత్యేక ఆర్డినెన్స్ తెచ్చి విద్య ఉద్యోగ సాంఘిక సంక్షేమ రంగాలలో మాదిగ మాది ఉపకులాల విద్యార్థులకు న్యాయం చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది దాదాపు నాలుగు నెలలు గడుస్తున్నా ఎస్సీ వర్గీకరణ అంశం గురించి ముఖ్య మంత్రి రేవంత రెడ్డి ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ విషయంలో జాప్యం చేయడం సిగ్గుచేటుగా భావిస్తున్నాం మాదిగల పైన ప్రేమ ఉంటే చిత్తశుద్ధితోటి ఎస్సీ వర్గీకరణ చేసి ఎస్సీ లో ఉన్న 59 కులాలకు రిజర్వేషన్లు ఏబిసిడి వర్గీకరణ చేసిఅన్ని రంగాలలో కూడా జనాభా దామాశిక ప్రకారం రిజర్వేషన్లు అమలు చేయాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో తదనంతరం ఎంఎస్ఎఫ్ కళాశాల కమిటీ అధ్యక్షులు భాను ,అధికార ప్రతినిధి హేమంత్, నందిని ,కీర్తన,ప్రశాంత్,ప్రసాద్ , తేజ రామ్ , శివకుమార్ మనిష ,తులసి, మాదిగ ఉపకులాల విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

## శ్రీకాంత్ చారికి ఘన నివాళులు

**టీ మీడియా, డిసెంబర్ 3, వనపర్తి బ్యూరో :**



ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణ త్యాగం చేసినకాసోజు శ్రీకాంతాచారి వర్ధంతి సందర్భంగా నివాళులు వారి చిత్రపటానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులుసూర్యవంశం గిరి,వనపర్తి పట్టణ యువజన అధ్యక్షుడురామస్వామి, మంద రాము, వజ్రాల రమేష్ పాల్గొన్నారు.

## విద్యకు అధిక ప్రాధాన్యం ఇస్తున్న ప్రభుత్వం

- **మండల అధ్యక్షుడు బి.మహేందర్ నాయుడు**

**టీ మీడియా, డిసెంబర్ 3, వనపర్తి బ్యూరో :**



ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యం ఇస్తుందని బిసి పొలిటికల్ జెఎసి మదనాపూర్ మండల అధ్యక్షుడు మహేందర్ నాయుడు అన్నారు. మంగళవారం మదనాపూర్ మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలను సందర్శించి, ప్రత్యేక అధికారి రేణుక సమక్షంలో వంటగది, వసతి ఏర్పాట్లను పరిశీలించారు.

అనంతరం ఆయన మాట్లాడుతూ బిసి పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ ఆదేశాల మేరకు మంగళవారం పరిశీలనకు వచ్చామన్నారు. మెనూ ప్రకారం భోజనం పెడుతున్నట్లు విద్యార్థులు చెప్పడం సంతోషకరమన్నారు. ప్రభుత్వం విద్యార్థుల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకుని ఈ మధ్యనే మెస్ , కాస్మొటిక్ చార్జీలు 40% పెంచిందన్నారు. ఇక్కడ సిసి కెమెరాలు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని, బిసి పొలిటికల్ జెఎసి ఆధ్వర్యంలో దాతల సహకారంతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయిస్తామని తెలిపారు. ప్రహరి గోడ లేకపోవడంతో విద్యార్థులకు చాలా ఇబ్బందిగా ఉందని స్థానిక ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి ప్రహరీ గోడ నిర్మాణానికి కృషి చేస్తామన్నారు. విద్యార్థులకు మంచి భోజనం, వసతి కల్పిస్తున్న సిబ్బందిని. అభినందించారు. ఈ కార్యక్రమంలో బిసి పొలిటికల్ జేఏసీ నాయకులు వెంకటన్న గౌడు, అంజన్న యాదవ్,రాఘవేందర్ గౌడ్, శివశంకర్, తదితరులు పాల్గొన్నారు.

## ఖాతానెంబర్ కోసం రూ.25వేల లంచం..

- **ఏసీబీ డీఎస్పీ శిరీష**

**టీ మీడియా, డిసెంబర్ 3,ముత్తుకూరు :**




శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా సర్వేపల్లి నియోజకవర్గం ముత్తుకూరు మండలం తహసీల్దార్ బాలకృష్ణారెడ్డి ఏసీబీ అధికారులకు పట్టుబడిన విషయంపైన జిల్లా ఏసీబీ డీఎస్పీ శిరీష పూర్తి వివరాలు మీడియాకు తెలిపారు. ఇవాళ ఏసీబీ అధికారులు ఈ కార్యాలయంపై దాడి చేశారు. విచారణ అనంతరం డీఎస్పీ విలేకరులతో మాట్లాడారు. పంటపాళెం గ్రామానికి చెందిన ఓ రైతు తన తల్లి కాంతమ్మ పొలానికి సంబంధించి నోషనల్ నెంబర్ తొలగించి ఖాతా నెంబర్ వేసి రికార్డు సరిచేయాలని తహసీల్దార్ కు విన్నవించగా, ఆయన రూ. 25వేలు లంచం డిమాండ్ చేశారని ఏసీబీ డీఎస్పీ తెలిపారు. బాధితులు కార్యాలయంలో తహసీల్దార్ కు లంచం ఇస్తుండగా ఏసీబీ పట్టుకుందని తెలిపారు. విచారణ పూర్తయిన తర్వాత రిమాండ్ కు తరలిస్తామని డీఎస్పీ చెప్పారు.

# కన్నీళ్లకే కష్టాలు..! లారీ ప్రమాద

- ఒక్కో కుటుంబానిది.. ఒక్కొక్క కథ..!

**టి మీడియా, డిసెంబర్ 3,రంగారెడ్డి :**

జిల్లాలోని హైదరాబాద్ %-% బీజాపూర్ హైవే రోడ్డుపై లారీ బీభత్సంలో నలుగురు ప్రాణాలు కోల్పోయిన ఘటన తెలిసిందే..! ఈ ఘటనతో మృతుల కుటుంబాలలో తీరని విషాదం నెలకొంది. ఒకరు తమ పెద్దదిక్కును కోల్పోవడంతో కన్నీరు మున్నీరుగా విలపిస్తుంటే, మరొక కుటుంబంలో కన్నతల్లిని కోల్పోయారు. ఇటీవల పరీక్షలు రాసి రైల్వే ఉద్యోగం కోసం ఎదురుచూస్తున్న ఓ సోదరుడు.. పని కోసం వచ్చిన కొడుకు.. ఇలా వారి వారి కుటుంబాలలో ఒక్కొక్కరు ఈ ప్రమాదంలో మృత్యువాత పడ్డారు. సోమవారం(డిసెంబర్ 2) మధ్యాహ్నం కూరగాయలు అమ్మేందుకు ఇంట్లో నుంచి వచ్చిన వారంతా లారీ రూపంలో వచ్చిన మృతు శకటానికి బలయ్యారు. ఆలూరు గ్రామానికి చెందిన రాములు ఈ లారీ ప్రమాదపు ఘటనలో మృతి చెందాడు. ఈ మధ్యకాలంలోనే రాములు ఉన్న పొలాన్ని అమ్మి, ఇల్లు కట్టుకున్నాడు. కూతురు పెళ్లిని ఘనంగా చేయాలని అనుకున్నాడు. అంతలోనే మృత్యువు రూపంలో వచ్చిన లారీ వారి కుటుంబంలో తీరని శోకాన్ని మిగిల్చింది. తండ్రి లేడు అన్న విషయాన్ని ఆ కుటుంబ సభ్యులు జీర్ణించుకోలేకపోతున్నారు. ఇంటి పెద్ద దిక్కు లేకపోవడంతో ఆ కుటుంబం భవిష్యత్తు ఇప్పుడు వర్ణనాతీతంగా మారింది. తన తండ్రి లేని బ్రతుకు



తమకు వద్దని కన్నీరు మున్నేరుగా వినిపిస్తున్నారు రాములు కుటుంబ సభ్యులు. అదే గ్రామానికి చెందిన కృష్ణా అనే యువకుడు, తన తల్లి తండ్రి అన్నదమ్ములతో కలిసి పొలం పనులకు వెళ్లారు. ఆ తర్వాత టమాటాల బాక్సులు తెచ్చేందుకు రోడ్డు మీదకు రాగా, లారీ ఒక్కసారిగా దూసుకువచ్చింది. దీంతో కృష్ణ అక్కడికక్కడే మృతి చెందాడు. ఇప్పుడే వస్తానని చెప్పిన కొడుకు కానరాని లోకాలకు వెళ్లడంతో ఆ కుటుంబంలో తీరని విషాదం నెలకొంది. ఇటీవల కాలంలోనే కృష్ణ రైల్వే జాబ్స్ పరీక్షలు రాశాడు. చాలా బాగా రాశానని అతని సోదరి అరుణతో చెప్పుకున్నాడు. కానీ అంతలోపే కృష్ణ మృతితో వారి కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది. ఇక ఖానాపూర్‌లో నివసిస్తున్న శ్యామల సుజాత రోజులానే కూరగాయలు అమ్మేందుకు వచ్చింది. అంతలోనే మృత్యువులా దూసుకొచ్చిన లారీ వాళ్ల కుటుంబంలో తీరని విషాదాన్ని మిగుల్చింది. శ్యామల సుజాతకు ఒకే ఒక్క కొడుకు డిగ్రీ పూర్తి చేసుకున్నాడు. తన తల్లి లేదని తెలియడంతో జీర్ణించుకోలేకపోతున్నాడు.

మరోవైపు హైదరాబాద్ నుంచి పని కోసం వచ్చిన జమీల్ అనే యువకుడు ఈ లారీ ప్రమాదంలో మృతి చెందాడు. ఈ విధంగా నాలుగు కుటుంబాలలో ఒక్కొక్కరిని కోల్పోయారు. అయితే ఈ ప్రమాదం అతివేగంతో పాటు సింగిల్ రోడ్ ఉండడంతో ప్రమాదానికి కారణంగా భావిస్తున్నారు. ఒక్కసారిగా రద్దీ పెరగడం, వాహనాలు ఓవర్టేక్ చేయడం ప్రధాన సమస్య అని స్థానికులు చెబుతున్నారు. తరచూ ఇక్కడ రోడ్డు ప్రమాదాలు భయాందోళనకు గురిచేస్తున్నాయని ఖచ్చితంగా రోడ్డును వెడల్పు చేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# సీఎం పర్యటనకు ప్రతిష్ట బందోబస్తు

- పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్

**టీ మీడియా,డిసెంబర్ 3,పెద్దపల్లి :**

ముఖ్యమంత్రి గ్రూప్-4తో పాటుగా వివిధ పరీక్షల ద్వారా రిక్రూట్ అయిన అభ్యర్థులకు ఉద్యోగ నియామక పత్రలను బుధవారం అందజేత మరియు పలు అబివృద్ది పనుల శంకుస్థాపన కార్యక్రమాలలో భాగంగా పెద్ద కల్వలలో ముఖ్యమంత్రి పర్యటన ఉన్నందున పర్యటనకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని రామగుండము పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్.,ఐజి తెలిపారు. సీఎం పర్యటన సందర్భంగా పెద్దపల్లి రంగంపల్లి లోని వెంకట పద్మ ఫంక్షన్ హాల్లో బందోబస్తుకు వచ్చిన పోలీస్ అధికారులకు, సిబ్బందికి సిపి భద్రతారమైన సూచనలు ఇవ్వడం జరిగింది. మొత్తం 2000 మంది పోలీసు అధికారులు సిబ్బందితో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. ఎస్పి లు-07, అదనపు ఎస్పీ లు- 03, డీస్పీ /ఏసీపీ లు -15, సిఐ లు-.48, ఎస్ ఐ లు ౧124, మహిళా ఎస్ఐ లు ౧15, ఏఎస్ఐ /హెచ్ సి లు -316., పీసీ లు - 846, ఎచ్ జి లు - 384 మంది, క్యూర్టీ మెంబెర్స్ ౧70, స్పెషల్ పార్టీ లు -10 పోలీసు అధికారులు సిబ్బందితో పకడ్బందీగా బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని సిపి తెలిపారు. పెద్దపల్లి కలెక్టరేట్ లోని హెలిప్యాడ్, పబ్లిక్ మీటింగ్,శిల పలకాల ప్రారంభోత్సవాల, రుప్ టాప్,పబ్లిక్ మీటింగ్, డయాస్,పార్కింగ్ ప్రాంతాల వద్ద ఉండే పోలీసు అధికారులు అప్రమత్తంగా ఉండి అక్కడ ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు భద్రతాపరమైన సూచనలు ఇచ్చారు. పోలీసు బందోబస్తును సెక్టార్లుగా విభజించి డి ఎస్పీ/ఏసీపీ లు ఇంచార్జీ లుగా బారి బందోబస్తును ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. రోప్ పార్టీలు,రోడ్ ఓపెనింగ్ పార్టీ లు, పెట్రోలింగ్ పార్టీలు,ట్రాఫిక్ డైవర్షన్,పికెటింగ్,బిడి టీమ్స్ మొదలగు బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా పోలీస్ అధికారులు సిబ్బంది తమకు కేటాయించిన ప్రదేశలలో అప్రమత్తంగా ఉండి, విధులు నిర్వర్తించే సమయంలో సంయమనం పాటించాలని పక్కాగా విధులు నిర్వర్తించాలని ముఖ్యంగా పార్కింగ్, ట్రాఫిక్ డైవర్షన్ సెక్టర్ పోలీసులు అప్రమత్తంగా ఉండాలని ట్రాఫిక్ జామ్ కాకుండా చూడాలని సిపి గారు తెలిపారు. సిపి తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి డిసిపి చేతన ఐపిఎస్,మంచిర్యాల డిసిపి భాస్కర్ ఐపీఎస్,కొమరం భీం ఆసిఫాబాద్ ఎస్పీ శ్రీనివాస్,అడిషనల్ డిసిపి అడ్మిన్ సీ.రాజు,రాజన్న సిరిసిల్ల అడిషనల్ ఎస్పీ చంద్రయ్య,రామగుండం పోలీస్ కమిషనరేట్ ఎసిపిలు,సిఐ లు,ఎస్ఐ లు బందోబస్త్ హాజరైన అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.




# పథకం ప్రకారం వ్యాపారి హత్య

- 70లక్షలు స్వాధీనం
- జిల్లా ఎస్పీ రావుల గిరిధర్

**టీ మీడియా, డిసెంబర్ 3, వనపర్తి బ్యూరో :**



వ్యాపారంలో నష్టం వచ్చిందని ఆ అప్పుల నుండి బయట పడడానికి తనను నమ్మిన బంగారు వ్యాపారి దగ్గరున్న సొమ్మును కాజేసి నిండు ప్రాణాలు తీసి కటకటాల పాలయ్యారు కొందరు ప్రబుద్ధులు. మంగళవారం రోజు సాయంత్రం జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బంగారు వ్యాపారి హత్య కేసుకు సంబంధించి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ వివరాలు వెల్లడించారు.

నిందితులు

ఎ-1: దీపక్ మాలి తండ్రి షోహన్ లాల్ మాలి, గురబచ్చరాజ్ గ్రామం, చంద్రావల్ నగర్ మండలం, సోజత్ తాలూకా, పాళీ జిల్లా, రాజస్తాన్ రాష్ట్రం, ప్రస్తుతం బిజనపల్లి గ్రామం ,మండలం, నాగర్ కర్నూల్ జిల్లా.ఎ-2: రమేష్ మాలి తండ్రి షోహన్ లాల్ మాలి, , దవస్టియోకా బస్ గురబచ్చురాజ్ గ్రామం, చండావల్ నగర్ మండలం, సోజత్ తాలూకా, పాళీ జిల్లా, రాజస్తాన్ రాష్ట్రం, ప్రస్తుతం బిజనపల్లి గ్రామం %౮% మండలం, నాగర్ కర్నూల్ జిల్లా,ఎ-3: జగదీష్ మేఘ్వల్కో బస్, హిరవాస్ గ్రామం, గుడరాం సింగ్ మండలం, సోజత్ తాలూకా, పాళీ ఎ-4: ముఖేష్ మేఘ్వాల్ , మలియోంక బస్, గురబచ్చురాజ్ గ్రామం, చండవల్ మండలం, సోజత్ తాలూకా, పాళీ జిల్లా, రాజస్తాన్ రాష్ట్రం,రాజస్థాన్ కు చెందిన దీపక్ అనే వ్యక్తి నాగర్ కర్నూలు జిల్లా బిజినపల్లి మండల కేంద్రంలో ధనలక్ష్మి నగల దుకాణం నిర్వహిస్తున్నాడు. గుంటూరు జిల్లా మంగళగిరికి చెందిన శేష బంగారు, వెండితో తయారు చేసిన నగలను నాగర్ కర్నూలు, బిజినపల్లీ, ఇతర సమీప ప్రాంతాల్లోని దుకాణాలకు సరఫరా చేసి నగదును తీసుకెళ్ళేవాడు. అతని దగ్గరనే బంగారు ఆభరణాలను తీసుకునే వాడు అయితే రాజస్తాన్ రాష్ట్రానికి చెందినా దీపక్ వ్యాపారంలో నష్టం వచ్చి అప్పులు చేసి, ఆర్థిక ఇబ్బందుల కలిగినందున, తన షాపు కు రేగులేర్ గా వచ్చే బంగారు వ్యాపారి శేష వచ్చినప్పుడు అతనితో ఎక్కువ బంగారం డబ్బులు ఉన్నది. చూసి ఎలాగైనా తను చేసిన అప్పులు తీర్చాలనే ఉద్దేశంతో శేషను తుదిముట్టించి అట్టి బంగారు డబ్బులను దోచుకో వాలనే ఉద్దేశంతో రాజస్తాన్ లో వున్న తన తమ్ముడు రమేష్ కు ఫోన్ చేసి తన పథకం గురించి చెప్పిగా అతను ఒప్పుకొని అట్టి విషయం నిందితులు జగదీశ్, ముకేష్ లకు చెప్పగా వారు కూడా ఒప్పుకునారు. కేసును ఛేదించడంలో ప్రతిభ చూపిన వనపర్తి సీఐ, కృష్ణ, సిసిఎస్ సీఐ, రవిపాల్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్, నరేష్, సి సి ఎస్ ఎస్సైలు, రామరాజు,వేణు తిరుపతి రెడ్డి, గోపాల్పేట ఎస్సై నరేష్,వనపర్తి పట్టణ ఎస్సై, హరిప్రసాద్, పోలీసు సిబ్బందిని క్యాష్ రివార్డ్ తో జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అబినధించారు. ఈ సమావేశంలో వనపర్తి జిల్లా అదనపు ఎస్పి, రాందాస్ తేజావత్, వనపర్తి డిఎస్పి వెంకటేశ్వరరావు. వనపర్తి సీఐ, కృష్ణ, సిసిఎస్ సీఐ, రవిపాల్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్, నరేష్, సి సి ఎస్ ఎస్సైలు, రామరాజు,వేణు తిరుపతి రెడ్డి, గోపాల్పేట ఎస్సై నరేష్,వనపర్తి పట్టణ ఎస్సై, హరిప్రసాద్, పోలీసు సిబ్బంది ఇతరులు పాల్గొన్నారు.

## 'తెలంగాణ ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు'

- పుష్ప2 రిలీజ్ ముంగిట అల్లు అర్జున్ పోస్ట్

**టీ మీడియా ,డిశంబర్ 3,హైదరాబాద్:**



పుష్ప-2 సినిమా రిలీజ్ ముంగిట తెలంగాణ ప్రభుత్వానికి హీరో అల్లు అర్జున్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపాడు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతూ ట్వీట్ చేశాడు బన్నీ.. 'సినిమా ఇండస్ట్రీకి మీరు ఇస్తున్న సపోర్ట్‌కు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను. పుష్ప-2 టికెట్స్ పెంచుకునేందుకు జీవో ఇవ్వడం లాంటి మీ ఆలోచనాత్మక నిర్ణయం తెలుగు సినిమా ఎదుగుదలను ప్రోత్సహిస్తుంది' అని రాసుకొచ్చారు. ఈ ట్వీట్ కు తెలంగాణ సీఎంవో, సీఎం రేవంత్ రెడ్డి, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డిని ట్యాగ్ చేశారు. కాగా పుష్ప-2 సినిమాకు బెనిఫిట్ షోలతో పాటు టికెట్ల ధరలు పెంచుకునేందుకు తెలంగాణ ప్రభుత్వం అనుమతులిచ్చింది. డిసెంబర్ 4న రాత్రి 9.30 గంటలకే పడనున్న బెనిఫిట్ షోలకు గరిష్ఠంగా రూ.800 పెంచుకునేందుకు రేవంత్ సర్కారు పర్మిషన్ ఇచ్చింది. రాష్ట్రవ్యాప్తంగా సింగిల్ స్క్రీన్, మల్టీప్లెక్స్ థియేటర్లలో ప్రస్తుతం ఉన్న టికెట్ కు అదనంగా రూ.800 వరకు పెంచుకోవచ్చు. ఇక అర్ధరాత్రి 1 గంట నుంచి తెల్లవారుజామున 4 గంటల వరకు అదనపు షోలకు కూడా అనుమతించింది. ఇక డిసెంబర్ 5 నుంచి 8 వరకు సింగిల్ స్క్రీన్‌లలో రూ.150, మల్టీప్లెక్స్‌లో రూ.200 పెంచుకోవచ్చని తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. డిసెంబర్ 9 నుంచి 16 వరకు సింగిల్ స్క్రీన్‌లో రూ.105, మల్టీప్లెక్స్‌లో రూ.150, డిసెంబర్ 17 నుంచి 23 వరకు సింగిల్ స్క్రీన్‌లో రూ.20, మల్టీప్లెక్స్‌లో రూ.50 పెంచుకోవచ్చని ఈ ఉత్తర్వుల్లో పేర్కొంది. ఈ నేపథ్యంలోనే తెలంగాణ ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపాడు అల్లు అర్జున్.

## పెండింగ్ డబ్బులు తక్షణమే చెల్లించాలి

**టీ మీడియా ,డిశంబర్ 3,ఎండపల్లి:**



తెలంగాణ ఆశా వర్కర్ల యూనియన్ సిఐటీయు అదేశాల మేరకు మంగళవారం మండలంలోని అంబారిపేట గ్రామ ప్రాధమిక ఆరోగ్య కేంద్రం వద్ద ఆశా కార్యకర్తలు తమకు రావలసిన బకాయిల కోసం ధర్నా నిర్వహించారు. లెప్రసి,పల్స్ పోలియో పెండింగ్ డబ్బులు చెల్లించిన తర్వాతనే కొత్త సర్వేలు ప్రారంభించాలని నినాదలు చేశారు. ఈ సందర్బంగా ఆశా కార్యకర్తలు మాట్లాడుతూ. సంబంధిత అధికారులు డిసెంబర్ 2వ తేదీ నుండి రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో లెప్రసి సర్వే చేయాలని ఆశాలకు జిల్లా అధికారులు ఉత్తర్వులు జారి చేసారని లెప్రసీ సర్వే కోసం శిక్షణ కూడా ప్రారంభించారని,2023సంవత్సరం నుండి మాకు ఇంతవరకు పాత సర్వే బకాయిలు చెల్లించలేదని ఈ నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఆపాలని లెప్రసి,పల్స్ పోలియో పెండింగ్ డబ్బులు చెల్లించిన తర్వాతనే కొత్త సర్వేలు నిర్వహించాలని. కుటుంబ భారం ఆర్థికంగా ఎన్నో ఇబ్బందులకు గురి అవుతున్నామని మానసికంగా అనేక ఇబ్బందులు పడుతున్నామని సంవత్సరాల తరబడి చేసిన పనికి డబ్బులు చెల్లించకుండా రాష్ట్ర ప్రభుత్వం ఆశాలను మోసం చేస్తూన్నారు అని ఇప్పుడు మళ్లీ కొత్తగా లెప్రసి సర్వే చేయాలని ఒత్తిడి చేయడం న్యాయం కాదని సమస్యలు పరిశీలించి,వెంటనే పెండింగ్ బిల్లులు చెల్లించి ఆశాలను ఆర్థికంగా ఆదుకోవాలని ప్రభుత్వాన్నికోరారు. ఈకార్యక్రమంలోఆశావర్కర్లువిమల,సరస్వతి, కవిత,ప్రమీల,స్వప్న, నర్మాద,సుజాత,లక్ష్మి,కనక లక్ష్మి,సరళ,విజయ,స్వప్నలక్ష్మి, సామిర,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణిలో పాల్గొన్నమంత్రి పొన్నం ప్రభాకర్

- ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ జిల్లెల చిన్నారెడ్డి

**టీ మీడియా, డిసెంబర్ 3, వనపర్తి బ్యూరో:**



ప్రజల నుండి వివిధ సమస్యల పై వినతులు స్వీకరించిన మంత్రి పొన్నం ప్రభాకర్ , రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి , స్టేట్ నోడల్ అధికారి దివ్య .పలు సమస్యలపై అధికారులతో మాట్లాడి వెంటనే పరిష్కరించారు. ప్రజా పాలనలో తమ ప్రభుత్వం నేరుగా ప్రజల వద్దకే వచ్చి సమస్యలు పరిష్కారం చేస్తుందని వివరించిన మంత్రి .ప్రజావాణి కార్యక్రమంలో వస్తున్న వినతులు సమస్య పరిష్కారం త్వరితగతిన జరగాలని అధికారులను ఆదేశించారు. భూ సమస్యలు, లా అండ్ ఆర్డర్, ఇతర కేసుల వినతులు స్వీకరించారు.

సిరిసిల్ల జిల్లాలో తమ పై అక్రమంగా నమోదైన కేసులపై మహిళ ప్రజావాణిలో చెప్పగా వెంటనే సిరిసిల్ల ఎస్పీ తో మాట్లాడిన మంత్రి పొన్నం ప్రభాకర్ . బోధన్, మెదక్, మెట్ పల్లి నిజాం షుగర్ కర్మాగారాలలో పనిచేస్తున్న కార్మికులకు జీతాలను ఇప్పించాలని కోరుతూ ప్రజావాణిలో కార్మికులు అర్జీ ఇచ్చారు. సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడి త్వరలోనే జీతాల సమస్య పరిష్కారం అయ్యే విధంగా చూస్తామని చిన్నారెడ్డి , దివ్య హామీనిచ్చారు. బేగంపేట్, అమీర్ పేట్ సహా పలు ప్రాంతాల్లోని హాకర్స్ సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని చిన్నారెడ్డి, దివ్య తెలిపారు. జీహెచ్ఎంసీ, ట్రాఫిక్ పోలీస్ అధికారుల నుంచి తమకు ఇబ్బందులు లేకుండా చూడాలని హాకర్స్ ప్రజావాణిలో దరఖాస్తు చేసుకున్నారు. 61 సంవత్సరాల వయస్సు నిండిన విలేజ్ రెవెన్యూ అసిస్టెంట్ ల వారసులకు కారుణ్య నియామకాలు చేపట్టాలని ప్రజావాణిలో దరఖాస్తు చేసుకున్నారు. ఈ విషయంలో ప్రభుత్వం త్వరలోనే పరిష్కార మార్గం చూస్తుందని, ఎవరు కూడా ఆందోళన చెందవద్దని చిన్నారెడ్డి , దివ్య భరోసా ఇచ్చారు. తార్నాక, కవాడిగూడ ప్రాంతాల నుంచి వచ్చిన పలువురు మహిళలు తమకు పెన్షన్లు మంజూరు చేయాలని కోరగా, వారి ప్రత్యేకతలు గుర్తించి తగిన చర్యలు తీసుకుంటామని చిన్నారెడ్డి , దివ్య భరోసా ఇచ్చారు.

**430 దరఖాస్తులు**

మహాత్మా జ్యోతిబా పూలే ప్రజా భవన్ లో మంగళవారం జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో 430 దరఖాస్తులు అందాయి.

పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలకు సంబంధించి 114 , మైనారిటీ సంక్షేమ శాఖకు 126, విద్యుత్ శాఖకు 54, రెవెన్యూ శాఖకు 46, హోం శాఖకు 20, ఇతర శాఖలకు 70 దరఖాస్తులు అందాయి. ప్రజావాణి కార్యక్రమం ఇంచార్జీ డాక్టర్ జీ చిన్నారెడ్డి , స్టేట్ నోడల్ అధికారి దివ్య దేవరాజన్ పాల్గొని దరఖాస్తులు స్వీకరించారు.

# దండు పాళం ముఠా మున్సిపల్ పాలక వర్గం

- మాజీ మున్సిపల్ చైర్మన్, మాజీ వైస్ చైర్మన్
- గట్టు యాదవ్, వాకిటి శ్రీధర్

**టీ మీడియా, డిసెంబర్ 3,వనపర్తి బ్యూరో :**




మున్సిపల్ విజయోత్సవాలకు ప్రజల సొమ్ము దుర్వినియోగం , పాత నిధులు నిలుపు కోలేదు .కొత్త నిధుల ఊసులేదు. మంగళవారం నిరంజన్ రెడ్డి స్వగృహంలో పత్రికా సమావేశం జరిగింది. సమావేశములోకౌన్సిలర్స్ నాగన్న యాదవ్, ఉంగ్లమ్. అలేఖ్య తిరుమల్ మాట్లాడారు. గట్టు యాదవ్ మాట్లాడుతూఏమి సాధించారని ఎమ్మెల్యే, చైర్మెన్ విజయోత్సవాలు జరుపుతున్నారో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. రోడ్ల విస్తరణ పూర్తి చేస్తామని చెప్పి 10శాతం మిగిలి ఉన్న రోడ్ల విస్తరణ పూర్తి చేయడానికి చెత్తకాలేదని ఎద్దేవా చేశారు. సుందరంగా చేసిన చెరువులను పట్టించుకొనే నాథుడు లేడు అని అన్నారు. రెండు ఏండ్లు కరోనా వచ్చిన మిగిలిన రెండు సంవత్సరాలలో పట్టణాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేశామని రోడ్ల విస్తరణ 90శాతం పూర్తి చేశామని కేవలం పానగల్ రోడ్,కర్నూల్ రోడ్ కొంత బాగం మిగిలిపోయిందని ప్రగల్బాలు పలికిన కాంగ్రెస్ నాయకులు నేటికీ పూర్తి చేయలేదని అన్నారు. మున్సిపల్ చైర్మన్ గా 52 కోట్ల టిఎఫ్ఐడిసి తెచ్చిన నిధులు, హెచ్డిఎఫ్ కింద 22కోట్లు మంజూరు చేసిన నిధులు కూడా ఖర్చు చేయలేని దుస్థితి మీదని విమర్శించారు. మున్సిపల్ చైర్మన్ కీలుబొమ్మ మాదిరి ఒక కాంగ్రెస్ నాయకుడు చేతిలో మారారని మున్సిపల్ కార్యాలయాన్ని ఒక రాజ్యాంగేత్తర శక్తికి అప్పజెప్పరాని అన్నారు. రేవంత్ రెడ్డి పిట్టల దొరలాగ హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేశారని అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలు, మహిళలకు 2500, కళ్యాణ లక్ష్మితో పాటు తొలం బంగారంఉచిత కరెంటు, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం విద్యార్థులకు స్కూటీ, ల్యాప్ టాప్ ,రైతులకు ఇచ్చిన హామీలు నెరవేర్చి విజయోత్సవాలు చేయాలని డిమాండ్ చేశారు. వాకిటి.శ్రీధర్ మాట్లాడుతూ 14ఏండ్ల ఉద్యమం,10ఏండ్ల అధికారంలో కె.సి.ఆర్ బంగారు తెలంగాణ దిశగా రాష్ట్రాన్ని మార్చారని,పాత సంక్షేమ పథకాల కు కోత విధించి కొత్త పథకాలు అమలు చేయకుండా రాష్ట్రాన్ని తిరోగమన దిశలో నడుపుతున్నారని విమర్శించారు. రేవంత్ రెడ్డి ప్రజలను వాగ్దానాల మత్తులో ముంచి 420హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి ప్రజలను హరిగోస పెడుతున్నారని,రేవంత్ రెడ్డిని తిట్టిన తిట్లు ఏ ముఖ్యమంత్రిని ప్రజలు తిట్టలేదని అన్నారు. ఇవ్వాళ ప్రభుత్వం నిధులు విడుదల చేయకపోయినా మున్సిపల్ నిధులు వెచ్చించి విజయోత్సవాలు చేయడం ప్రజల సొమ్ము దుర్వినియోగం చేస్తున్నారని విమర్శించారు. మున్సిపల్లో చిన్న గుంట పూడ్చడానికి,ట్యూబ్ లైట్ వేయడానికి కూడా నిధులు లేకుండా దోచుకుంటున్నారని నేను కలెక్టర్ కి ఫిర్యాదు చేయడంతో ట్యూబ్ లైట్లు వేశారని ఎగతాళి చేశారు. మున్సిపల్ నిధులతో అడ్వటేజిలు , విందులు, వినోదాలు చేయడానికి సిగ్గు ఉండాలి ఆరోపించారు. మున్సిపాలిటీ ని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంగా మార్చారని అన్నారు. తమ హయాములో మంజూరు అయిన ఐటీ టవర్ వెనక్కి పంపియడంతో విద్యార్థులు జీవితాలతో అడుకున్నారని అన్నారు. బి.ఆర్.ఎస్ పాలకవర్గాన్ని అక్రమంగా దించి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పాలకులు ఎంత అభివృద్ధి సాధించారో ప్రజల ముందు పెట్టాలని డిమాండ్ చేశారు. నాగన్న యాదవ్, తిరుమాల్ మాట్లాడుతూ నిధుల లేమితో ప్రజలకు సమాధానం చెప్పలేకపోతున్నామని అన్నారు. కౌన్సిలర్స్ కు విలువ లేకుండా వుంది అని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంగా మార్చారని అన్నారు. ఈ సమావేశములో నందిమల్ల.అశోక్, కంచె.రవి,స్టార్.రహీమ్, జాత్రునాయక్, సూర్యవంశపు.గిరి, చిట్యాల.రాము,సయ్యద్. జామీల్,జె.శ్రీను,వజ్రాల.రమేష్,తోట.శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# బైపాస్ రోడ్డు నిర్మాణానికి నిధులు విడుదల

**టీ మీడియా, డిసెంబర్ 3, పెద్దపల్లి బ్యూరో:**

పెద్దపల్లి, ఆంధ్రప్రభ : ఏళ్ల తరబడి ఎదురుచూస్తున్న పెద్దపల్లి బైపాస్ రోడ్డు నిర్మాణానికి నిధులు విడుదల చేస్తూ ప్రభుత్వం జీవో విడుదల చేసింది. మంగళవారం పెద్దపెల్లి బైపాస్ రోడ్డు నిర్మాణం కోసం రూ.82 కోట్ల విడుదల చేస్తూ జీవో విడుదల చేసింది. ఎన్నికల సమయంలో పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు బైపాస్ రోడ్డు ఏర్పాటుకు హామీ ఇచ్చారు. పలుమార్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా పెద్దపల్లిలో సీఎం పర్యటన సందర్భంగా నిధులు విడుదలయ్యాయి. బైపాస్ కు నిధులు మంజూరు చేసిన సీఎం రేవంత్ రెడ్డి కి అందుకు సహకరించిన మంత్రి శ్రీధర్ బాబుకు పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు కృతజ్ఞతలు తెలియజేసారు



GOVERNMENT OF TELANGANA
ABSTRACT

TR&B Department – Formation of 4 Lane Bypass Road to Peddapally District HQ from Peddakalva village to Appannapet village from Km 0/0 to 12/100 along with central lighting (connecting in between HKR from Km 192/0 to 203/0) along the HMWSSB pipe line in Peddapally District- Administrative Sanction -Accorded – Orders – Issued.

TRANSPORT, ROADS & BUILDINGS (R.II) DEPARTMENT

G.O.Rt.No. 912 — Dated-03-12-2024.

Read the following:

1. From the Chief Engineer (R&B) SR&CRN, Hyderabad, Lr.No.1555/DCE-R/EE-R/DEE-3/AEE/2024,dt:05-03-2024, 20.06.2024 & 13-09-2024.
2. G.O.Ms.No.110, MA&UD (ENGG)Dept, dated 23.08.2024

ORDER:

In the circumstances reported by the Chief Engineer(R&B), State Roads & CRN, Hyderabad in the reference read above, Government, after careful examination, hereby accord administrative sanction for an amount of Rs.82.00 crores (Rs. Eighty Two crores only) for the work "Formation of 4 Lane Bypass Road to Peddapally District HQ from Peddakalva village to Appannapet village from Km 0/0 to 12/100 along with central lighting (connecting in between HKR from Km 192/0 to 203/0) along the HMWSSB pipe line in Peddapally District", under MDR Plan under Head of Account: 5054-04-337-25-07-530-531, duly allotting additional grant for the financial year 2024-25, subject to inviting tenders, after obtaining encumbrance free land.

2. The Chief Engineer (R&B), State Roads & CRN, Hyderabad, shall take further action in the matter accordingly.

3. This order issues with the concurrence of Finance (EBS-X) Department vide their U.O.No.2607459/281/A1/EBS.X/2024, Dt. 16.07.2024.

(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF TELANGANA)

VIKAS RAJ
SPECIAL CHIEF SECRETARY TO GOVERNMENT

## 95 శాతం పూర్తయిన సర్వే నమోదు ప్రక్రియ

**టీ మీడియా, డిసెంబర్ 3 ,ఆత్మకూరు :**



ఆత్మకూరు పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో మండలంలోని వివిధ గ్రామాల్లో ఇటీవల నిర్వహించిన కుటుంబ ఇంటింటి సర్వే నమోదు దాదాపు 95 శాతం పూర్తికావస్తుందని డాటా ఎంట్రీ చేస్తున్న ఆపరేటర్లకు తప్పులు లేకుండా ఆన్లైన్లో నమోదు చేయాలని, లేనిపక్షంలో అధికారులకు తీవ్ర ఇబ్బందిగా కలుగుతుందని హెచ్చరించారు. డేటా ఎంట్రీ కార్యక్రమాన్ని ఎంపీడీవో శ్రీరామ్ రెడ్డి తనిఖీ చేశారు.

## గ్రామపంచాయతీ భవనం భూమి పూజ

- ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

**టీ మీడియా ,డిసెంబర్ 3, మక్తల్ :**



మక్తల్ నియోజకవర్గం కృష్ణ మండలం తంగిడి గ్రామంలో గ్రామపంచాయతీ భవనానికి భూమిపూజ, కృష్ణ మండల కేంద్రంలో 12 లక్షలతో అంగన్వాడి భవనానికి భూమి పూజ,గ్రామంలో గల ప్రాథమికోన్నత పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులు పాఠశాలకు రావడానికి వెళ్ళడానికి వీలుగా అనువైన సమయంలో బస్ ను నడిపించేలా చెయ్యాలని వినతి పత్రాన్ని మక్తల్ నియోజకవర్గ ఎమ్మెల్యే డా. వాకిటి శ్రీహరి గారికి అందించారు. విద్యార్థుల వినతిపై ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి సానుకూలంగా స్పందించి, సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. దీనిపై విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.

## భార్య పుట్టినరోజు సందర్బంగా

- నిత్యఅవసర సరుకులు పంపిణి

**టీ మీడియా డిశంబర్ 2:ఎండపల్లి**



మండలం అంబారిపేట గ్రామానికి చెందిన చెరుక సత్తయ్య అనే యువకుడు గత కొంతకాలంగా అనారోగ్యానికి గురై ఇంటివద్దనె ఉంటు ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నాడు. విషయాన్ని తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య పేద కుటుంబాల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సముద్రాల రమేష్ గుప్తా అదే గ్రామానికి చెందిన సూదుల అంజయ్య జగిత్యాల కు విషయం తెలుపగా,సోమవారం అంజయ్య భార్య ఉమారాణి జన్మదినం రోజున నిరుపేదలకు సహాయం చేయాలనే ఆలోచనతో ఇంటి వద్దనే అనారోగ్యం తో వున్నా సత్తయ్యకు సుమారుగా మూడు వేల రూపాయల నిత్యాసర సరుకులను సముద్రాల రమేష్ గుప్తా కు అందించగా ఆ సరుకులను రమేష్ చెరుకు సత్తయ్యకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మోతే ప్రసాద్,అల్లే తిరుపతి యాదవ్,బండారి లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## టీం సభ్యులను అభినందించిన

- జిల్లెల చిన్నారెడ్డి , ఆదిత్య రెడ్డి

**టీ మీడియా, డిసెంబర్ 3, వనపర్తి బ్యూరో :**



ఢిల్లీ పబ్లిక్ స్కూల్లో జరిగిన స్టేట్ లెవెల్ వాలీబాల్ పోటీలలో మొదటి స్థానం గెలుపొందిన బాల్ నగర్ మండలం చిన్న రేవల్లి గ్రామంకు చెందిన టీం సభ్యులను అభినందించిన జిల్లెల చిన్నారెడ్డి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు ,డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి స్టేట్ ఏఐపిసి కోఆర్డినేటర్ .మహాత్మ జ్యోతిబాపూలే ప్రజా భవన్ లో వాలీబాల్ స్టేట్ లెవెల్ లో గెలుపొందిన టీం సభ్యులను అభినందించారు. చిన్నారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు విధ్యతో పాటు,క్రీడలలో కూడా రాణించాలి అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీం సభ్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సమాఖ్య సభ్యులకు చెక్కులు

- అందజేసిన ఎమ్మెల్యే

**టీ మీడియా ,డిసెంబర్ 3 ,మక్తల్**




:మక్తల్ పట్టణములోని మున్సిపల్ కార్యాలయము లో మహిళా సమాఖ్య సభ్యులతో సమావేశానికి ముఖ్య అతిథులుగా శాసనసభ్యులు వాకిటి శ్రీహరి ట్రైని కలెక్టర్ గరిమా నరుల పాల్గొని మహిళలకు చెక్కులు ఇచ్చారు. ఇట్టి కార్యక్రమం లో మున్సిపల్ కమిషనర్ భోగేశ్వర్ మున్సిపల్ సిబ్బంది మరియు కౌన్సిలర్లు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు మహిళాలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకాంతాచారి త్యాగం శాశ్వతం

- మండ్ల దేవన్ననాయుడు

**టీ మీడియా, డిసెంబర్ 3, వనపర్తి బ్యూరో :**



తెలంగాణ ఉద్యమంలో ప్రాణత్యాగం చేసిన శ్రీకాంతాచారి తెలంగాణ మలిదశ ఉద్యమంలో ప్రాణత్యాగం చేసిన శ్రీకాంతాచారి 15.వ వర్ధంతి సందర్భంగా వాల్మీకి సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమకారుడు వాల్మీకి సంఘం జిల్లా కన్వీనర్ మండ్ల దేవన్న నాయుడు. బుసిరెడ్డి స్వామి శ్రీకాంతాచారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. మంగళవారం శ్రీకాంతాచారి వర్ధంతి సందర్భంగా ఆయన వారు మాట్లాడుతూ గత బారాస పదేళ్లు అధికారంలో ఉండి వారి హయంలో ఉద్యమకారులను విస్మరించింది అని దేవన్న నాయుడు ఆవేదన పడ్డారు. శ్రీకాంతాచారి నీకు జోహార్లు అని అన్నారు.